పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు

నిర్మల్ చైన్‌గేట్, నవంబర్ 12 : నిర్మల్ జిల్లా బాసర ట్రిపుల్ ఐటీలో చదువుతున్న విద్యార్థిని వ్యక్తిగత కారణాలతో ఆత్మ హత్య చేసుకుందని ఈ ఘటనపై అక్కడి స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి ఇన్వెస్టిగేషన్ చేస్తున్నట్లు కలెక్టర్ అభిలాష అభినవ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థి ఆత్మహత్య చేసుకుంటున్నట్లు సూసైట్ నోట్ లభించిందని, దాని ప్రకారం విచారణ జరుగుతుందన్నారు. ప్రభుత్వ పాలన యంత్రాంగం ఆమె కుటుంబసభ్యులకు సహాయం అందించేం దుకు అందుబాటులో ఉందన్నారు. ఈ ఘటనపై పూర్తి ఇన్వె స్టిగేషన్ అయ్యే వరకు ఎవరు ఎలాంటి రాజకీయంగా, వ్యక్తి గత ప్రకటనలు చేయవద్దని పేర్కొన్నారు.

ఎస్సైపై దాడి సబబు కాదు..

విధి నిర్వహణలో భైంసా ఆసుపత్రికి వెళ్లిన ఎస్సై గణేశ్‌పై దాడి చేయడం సబబు కాదని జిల్లా పోలీసు సంక్షేమ సంఘం పేర్కొంది. మంగళవారం పోలీసు అధికారులు ఎస్పీ జానకి షర్మిలను కలిసి లిఖిత పూర్వకంగా పత్రం అందజేశారు. భైంసా ఆసుపత్రి వద్ద విధి నిర్వహణలో ఉన్న ఎస్సైని పట్టు కుని, నా కూతురిని నువ్వే చంపేశావ్ అంటూ గల్ల పట్టుకుని లాగుతూ కొట్టడం న్యాయమా అని పేర్కొన్నారు. బిడ్డను పోగు ట్టుకున్న కడుపు కోత అర్థం చేసుకోగలం కానీ.. అంకిత భావంతో పనిచేసే పోలీసుల మీద దాడి చేయడం మంచిది కాదని పోలీసు అధికారులు తీవ్రంగా ఖండించారు. ఆత్మహ త్యకు ఎస్సైకి ఏమైనా సంబంధం ఉందా అని పేర్కొన్నారు. పోలీసు అధికారుల మీద దౌర్జన్యం చేసి మానసిక స్థైర్యాన్ని దెబ్బతీయద్దని పేర్కొన్నారు. విధి నిర్వహణలో ఉన్న ఎస్సై ని అవమానించి దాడి చేసిన మృతురాలి తల్లి ఐన పూరి ఉజ్వల పై చర్యలు తీసుకోవాలని నిర్మల్ జిల్లా పోలీసు అధికారులు జిల్లా ఎస్పీని కోరారు.

నేడు నిర్మల్‌లో విద్యాసంస్థల బంద్

బాసర, నవంబర్ 12 : ట్రిపుల్ ఐటీలో స్వాతిప్రియ ఆత్మహత్య ఘటనలో ఏబీవీపీ కార్యకర్తలపై ట్రిపుల్ ఐటీ సెక్యూరిటీ సిబ్బంది దాడి చేయడంతో సాయికుమార్ తీ వ్రంగా గాయపడ్డాడు. ఈ అమానుష దాడికి పాల్పడినం దుకు బుధవారం నిర్మల్ జిల్లా వ్యాప్తంగా విద్యాసంస్థల బంద్‌కు ఏబీవీపీ పిలుపునిచ్చిందని ఏబీవీపీ రాష్ట్ర కార్య దర్శి చింతకాయల ఝాన్సి ఒక ప్రకటనలో తెలిపారు.

విద్యార్థిని మృతికి సంతాపం

బాసర, నవంబర్ 12 : ట్రిపుల్ ఐటీలో మంగ ళవారం స్వాతిప్రియ మృతిపై పలువురు సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి వీసీ గోవర్ధన్, అధికారులు, విద్యార్థులు రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం వీసీ గోవర్ధన్ మాట్లాడుతూ.. భవిష్యత్ ఉన్న విద్యార్థిని స్వాతిప్రియ ఆత్మహత్యకు పాల్ప డడం బాధకరమని, ఆమె మరణం దిగ్భ్రాం తిని కలిగించిందన్నారు. విద్యార్థిని కుటుంబా నికి వర్శిటీ తరపున సంతాపం తెలిపారు.

విద్యార్థిని చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఇన్‌చార్జి వీసీ గోవర్ధన్

అమ్మా.. క్షమించు..!

స్వాతి ప్రియ

వీడని మిస్టరీ

బాసర, నవంబర్ 12 : బాసర ట్రిపుల్ ఐటీలో పీయూసీ రెండో సంవత్సరం చదువుతున్న స్వాతిప్రియ ఆత్మహత్య మిస్టరీగా మారింది. ఆత్మహత్యకు ముందు తాను రాసుకున్న సూసైడ్ నోట్‌లో 'నా చావుకు ఎవరు కారణం కాదంటూనే.. నా ఫోన్ ఓపెన్ చేయవద్దని' స్వాతి ప్రియ పేర్కొంది. స్వాతిప్రియ తల్లిదండ్రులు 'నా కూతురు చావుకి ట్రిపుల్ ఐటీ యాజమాన్యమే' కారణమని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. సీనియర్ విద్యార్థి వేధింపుల వల్ల ఆత్మహత్యకు పాల్పడిందా? అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. సూసైడ్‌నోట్‌తోపాటు విద్యార్థిని ఫోన్‌ను పరిశీలిస్తున్నారు. గతంలో సీనియర్ విద్యార్థి వేధిస్తున్నాని యాజమాన్యానికి ఫిర్యాదు చేసింది. దీనిపై కూడా చర్యలు తీసుకున్నారా? సీనియర్ విద్యార్థిని సస్పెండ్ చేసిన తర్వాత ఏమైనా వేధింపులు ఉన్నాయా? అనే కోణాల్లో పోలీసులు విచారణ ప్రారంభించారు. మొత్తానికి కొంత ఆలస్యం అయినా నిజాలు తెలనున్నాయి.

- నా చావుకు ఎవరూ కారణం కాదని సూసైడ్ నోట్
- నా ఫోన్‌ను అక్కతప్పా.. ఎవరూ ఓపెన్ చేయద్దు..
- తాత సమాధి పక్కన పూడ్చి పెట్టండి.. తాతతో ఉన్నట్టు ఉంటుంది..
- నా బాడ్డ చావుకు ట్రిపుల్ ఐటీ యాజమాన్యం కారణమని తల్లిదండ్రుల ఆరోపణ
- పోలీసుల విచారణలో తేలనున్న నిజం

మమ్మీ-డాడీ.. అక్కను, తమ్ముడిని బాగా చూసుకోండి..

ఒకరిపై ఒకరు ఫిర్యాదు..

స్వాతిప్రియ ఆత్మహత్య ఘటనతో సోమవారం ట్రిపుల్‌ఐటీ గేటు ఎదుట ఏబీవీపీ కార్యకర్తలు గేటు ఎక్కి లోపలికి వెళ్లాలని ప్రయత్నించారు. ఈ సందర్భంగా ట్రిపుల్ ఐటీ సెక్యూరిటీ సిబ్బంది, ఏబీవీ పీ కార్యకర్తలకు మధ్య ఘర్షణ చోటు చేసుకున్నది. ఏబీవీపీ కార్యకర్తల్లో ఒకరికి తీవ్ర గాయాలవ్వగా, సెక్యూరిటీ సిబ్బందికి కూడా గాయాలయ్యాయి. దీనిపై సోమవారం రాత్రి ఒకరిపై ఒకరు ఫిర్యాదు చేసుకున్న ట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనలో సెక్యూరిటీ సిబ్బంది ఇద్దరిపై కేసు నమోదు చేసినప్పుడు, మిగతా ది సీసీ పుటేజీ ఆధారంగా విచారణ జరిపి తప్పు చేసిన వారిపై కేసులు చేస్తామని పోలీసులు తెలిపారు.

బీఆర్ఎస్వీ కార్యకర్తల ధర్నా

ట్రిపుల్‌ఐటీ గేటు ఎదుట బీఆర్ఎస్వీ విద్యార్థి సంఘం కార్యకర్తలు మంగళవారం సాయంత్రం ట్రిపుల్ ఐటీ వీసీతో మాట్లాడడానికి రాగా అనుమతి ఇవ్వలేదు. మేము శాంతియుతంగానే కారణాలను ఇన్‌చార్జి వీసీ గోవర్ధన్‌ను తెలుసుకుంటామని, మాకు అనుమతి ఇవ్వాలని అడిగారు. అనుమతి లేదని పోలీసులు పేర్కొన్నారు. దీంతో బీఆర్ఎస్వీ నాయకులు విలేకరులతో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డి గోడదూకి విద్యార్థుల సమస్యలను తీర్చాలన్నాడని, మరీ ఇప్పుడు సీఎం అయి 11 నెలలు గడుస్తున్నా ట్రిపుల్ ఐటీపై ఎలాంటి చిత్తశుద్ధి లేదని, ఈ కాలంలో నలుగురు విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్నా పట్టించుకోవడం లేదని మండి పడ్డారు. విద్యాశాఖను తన వద్ద ఉంచుకుని విద్యావ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్నాడన్నారు. స్వాతిప్రియ ఆత్మహత్య ఘటనలో దోషులను శిక్షించాలన్నారు. లోపలికి అనుమతిం చక పోవడంతో గేటులోకి వెళ్లేందుకు ప్రయత్నించగా వారిని పోలీసులు అరెస్టు చేశా రు. బీఆర్ఎస్వీ బాసర మండలాధ్యక్షుడు రవి, ముధోల్ మండల ప్రెసిడెంట్ మహేశ్, భైంసా మండల ప్రెసిడెంట్ రావుల పోశెట్టి, లోకేశ్వరం మండల ప్రెసి డెంట్ ఈర్ల గణేశ్, తానూర్ మండల ప్రెసిడెంట్ గౌతం అద్దే సజన్ పాల్గొన్నారు.

బాసర ట్రిపుల్ వద్ద బీఆర్ఎస్వీ కార్యకర్తల ధర్నా, అరెస్టు చేస్తున్న పోలీసులు

మమ్మీ-డాడీ సారీ..

మమ్మీ-డాడీ.. మీ ఇద్దరికి సారీ.. నేను ఇలా చేస్తున్నందుకు చాలా బాధగా ఉంది. మనసు ఒప్పట్లే మమ్మీ నాకు, ఎప్పు చూసిన చచ్చి పోవాలి అని అనిపిస్తుంది. ఎందుకో చాలా భారంగా ఉంది. మీకు కూతురులా కాదు కొడుకులా ఉండామనుకున్న. కానీ.. నేను స్ట్రాంగ్‌గా ఉండలేక పోతున్న. చిన్నపిల్లలా ఏడుస్తున్నా. నా చావుకి ఎవరు కారణం కాలేదు. కాలేజీలో ఫ్రెండ్స్ ఎవరు కారణం కాదు. నా చివరి కోరిక.. మన వినోద్ అన్న అనాథ అవడంతో రోడ్లపై భిక్షం అడుక్కుంటూ తిరుగుతున్నడంటా.. అన్నకి మంచి ఫుడ్ పెట్టి బాగా చూసుకోండి. నేను లేని లోటు అన్న మీకు తీరుస్తాడు. నన్ను చూడడానికి నా ఫ్రెండ్స్, అన్నలు అందరు రావాలి. మమ్మీ నన్ను తాత పక్కన పూడ్చి పెట్టండి.. తాతతో ఉన్నట్లు అనిపిస్తుంది. ఎందుకో తప్పు చేస్తున్న అని అనిపిస్తుంది. కానీ నావల్ల అయితలేదు మమ్మీ. రిలేటీవ్‌తో మీరు చాలా మందితో మాట్లాడరు కదా.. అందరితో మాట్లాడండి. అక్క, తమ్ముడు వాళ్లను బాగా చూసుకోండి. తమ్ముడికి ఇష్టం వచ్చిన స్టడీ జాబ్ చేయించు మమ్మీ. అక్కకి నచ్చిన పెండ్లి చేయండి. తమ్ముడికి హాస్టల్‌లో ఉండాలని లేదు. బయటనే జాయిన్ చేయండి. డాడీ.. నువ్వు స్మోకింగ్ మానేయ. ఎలాంటి తప్పులు చేయకండి మంచిగా ఉండడి. మమ్మీ మా టెన్త్ ఫ్రెండ్స్‌కి, నాతో ఉన్న ఫ్రెండ్స్‌కి అందరికీ ఐ లవ్ యూ.. మై ఫాలోవర్స్ అందరికీ ఐ లవ్ యూ.. నా ఫోన్ అన్‌లైన్ ఫ్రెండ్స్‌కి మెస్సేజ్ చేయట్లే.. అని ఫిల్ అవుతారు. అక్క వాళ్లకి మెస్సేజ్ పెట్టు స్వాతి ఈజ్ నోమోర్ అని. అక్కా.. నేను సోరీ అక్క.. ఇలా చెల్లిలా నీతో ఉందాం అనుకున్న. కానీ.. నేను ఆరు, పదో తరగతి ఉన్నప్పటి నుంచి నువ్వు నాకు దూరంగానే ఉన్నావ్. ఐ మిస్ యూ.. సో జయసు అన్నకు రూ.800లు ఇవ్వాలి. నా ఫోన్‌పేలో ఉన్నాయి. నువ్వు ఇచ్చేయ్.. అక్కా పరేనా.. ఫోన్‌లో అన్నయ్య అని నంబర్ ఫీడ్ చేసి ఉంటుంది. మచ్ అక్క.. ఐ లవ్ యూ. మమ్మీ-డాడీ. అక్క, తమ్ముడికి ఎలాంటి బ్యాడ్ హాబిట్స్ అలవాటు అవ్వద్దు. అక్క నీకు ఏ ప్రాబ్లం ఉన్న నాకు డూరంగానే ఉన్నావ్. ఐ మిస్ యూ.. సో సారీ అక్క.. ఐ లవ్ యూ. మమ్మీ-డాడీ. అక్క, తమ్ముడికి ఎలాంటి బ్యాడ్ హాబిట్స్ అలవాటు అవ్వద్దు. అక్క నీకు ఏ ప్రాబ్లం ఉన్న డాడీకి చెప్పు అర్థం చేసుకుంటారు. తిడతారని అనుకోకు. నా ఫ్రెండ్స్ నా ఫ్యామిలీ ఎవరు వచ్చినా నన్ను ఒకసారి హగ్ చేసుకోండి. బతికున్నప్పుడు ఎలాగో నన్ను హగ్ చేసుకోలేదు. కనీసం ఇప్పుడైనా హగ్ చేసుకోండి. డాడీ నువ్వు మాల వేసుకున్నవ్. అయిన ఇలా చేస్తున్న తప్పట్లేదు. సారీ.. నాన్న ఐ లవ్ యూ. తెలిసి తెలియక ఎవరినైనా హర్ట్ చేసి ఉంటే ఐయాం సో సారీ. మమ్మీ-డాడీ నా పార్టులు ఏవైనా డొనేట్ చేయగలిగితే చేయండి. బాయ్ మమ్మీ, బాయ్ డాడీ.. సారీ ఇది నైట్ రాసిన. ఇది మార్నింగ్ లేచి రాస్తున్న. చనిపోవాలని డిసైడ్ అయిన. ఇంక వద్దు నాకు ఈలైఫ్. అక్కా.. నిపిల్లలకు నా పేరు పెట్టుకో.. అక్కా.. నువ్వు లక్కీ జేఈఈ మేయిన్స్‌కు ప్రిపేర్ అవ్వండి. ఆల్ ది బెస్ట్. మై వన్ అండ్ ఓన్లీ ఫ్రెండ్ అమృతకి సారీ.. ఇంకా వెళ్లిపోతున్న నేను. నితిన్.. నాతో ఈ మంత్ బాగా మాట్లాడినవు. వన్‌మంత్ అవుతుంది. అండ్ నిన్ను లైవ్‌లో చూసి కరెక్ట్‌గా నెల అవుతుంది. నీకు కూడా బాయ్. మీ అందరికీ సారీ.. అండ్ మమ్మీ-డాడీ.. మళ్లీ అక్క కడుపులోనే పుట్టాలి. అని అనుకుంటున్నా. మళ్లీ చెప్తున్న.. నా చావుకు నేను మాత్రమే కారణం.. ఎవరు కారణం కాదు. నా ఫోన్ మా అక్క తప్పా ఎవరు చూడాల్సిన అవసరం లేదు. కాల్స్ వచ్చిన మేస్సేజ్ వచ్చిన అక్క రెస్పాండ్ అవుతుంది. నా కోసం ఏడ్చిన వాళ్లు ఉన్నారు. నా మీద కోపంతో కూడా ఉన్నారు. వాళ్లందరికీ లవ్ యూ అండ్ బాయ్.. అందరికీ సైనింగ్ ఆఫ్ ఫరేవర్.. ఏదో రాయాలి అని ఉంది. బట్ ఏం రాయాలో అర్థం కావట్లే, బట్ ఐ ఫీల్ సో ఎంటీ నౌ ఏం లేదు.. ఇంకా నా లైఫ్‌లో అన్నట్లు బట్ ఓకే ఇట్స్ ఫైన్ బాయ్ గైస్ లవ్ యూ ఆల్.

సీఎస్వో విధుల నుంచి తొలగింపు

విధులు బహిష్కరించి గేటు వద్ద కూర్చున్న సెక్యూరిటీ సిబ్బంది

బాసర, నవంబర్ 12 : స్వాతిప్రియ ఆత్మహత్య ఘటనలో ఏబీవీపీ కార్యకర్తలు, ట్రిపుల్ ఐటీ సెక్యూరిటీ సిబ్బందికి మధ్య జరిగిన ఘర్షణలో ఏబీవీపీ కార్యకర్తలకు తీవ్ర గాయాలైన విషయం తెలిసిందే. కాగా.. ఈ ఘటనలో సీఎస్‌వోగా(చీఫ్ సెక్రటరీ ఆఫీసర్) పని చేస్తున్న రాకేశ్‌ను విధుల నుంచి తొలగించారు. పోలీసు శాఖ జారీ చేసిన ఉత్తర్వుల మేరకు విధుల నుంచి రిలీవ్ చేశారు.

బహిష్కరించిన సెక్యూరిటీ సిబ్బంది

ఏబీవీపీ, సెక్యూరిటీ సిబ్బందికి మధ్య జరిగిన ఘర్షణలో ఏబీవీపీ కార్యకర్తలకు తీవ్ర గాయం అవ్వడంతో ఏబీవీపీ కార్యకర్తల ఫిర్యాదు మేరకు ఇద్దరు సెక్యూరిటీ సిబ్బందిపై కేసు నమోదైంది. దీనికి నిరసనగా సెక్యూరిటీ సిబ్బంది కేసును ఎత్తివేయాలంటూ రెండు గంటలపాటు ట్రిపుల్ ఐటీ గేటు ఎదుట కూర్చున్నారు. అనంతరం ఇన్‌చార్జి వీసీ గోవర్ధన్ సముదాయించడంతో మళ్లీ విధుల్లోకి వచ్చారు.

క్యాండిల్ ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు

క్యాండిల్ ర్యాలీ

బాసర, నవంబర్ 12 : స్వాతిప్రియ మృతిపై మంగళవారం రాత్రి ట్రిపుల్ ఐటీ విద్యార్థులు క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఇందులో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పెద్దపులి అలజడి

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాల్లో నిత్యం ఎక్కడోచోట కదలికలు

- నిర్మల్ జిల్లా పశ్చిమ కనుమల్లో మకాం వేసిన టైగర్
- మంచిర్యాల అడవుల్లో తచ్చాడుతున్న మరొకటి
- అటవీ సమీపంలోని పల్లెల్లో పశువులపై దాడులు
- భయపడిపోతున్న రైతులు, ప్రజలు
- రక్షణ చర్యల్లో అటవీ అధికారులు

ఆడెల్లి తాండ శివారులో అక్టోబర్ 26న పులి దాడిలో గాయపడ్డ ఆవు

మంచిర్యాల, నవంబర్ 12 (నమస్తే తెలంగాణ ప్రతి నిధి) : ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పెద్దపులుల సంచా రం అలజడి సృష్టిస్తున్నది. కొన్ని రోజులుగా మంచిర్యా ల, నిర్మల్ జిల్లాల్లోని అటవీప్రాంత పల్లెల్లో నిత్యం ఎక్క డో చోట పశువులపై దాడులు చేస్తుండగా, ప్రజానీకం భయాందోళనలకు గురవుతున్నది. ఇక రాత్రి.. తెల్లవారు జామున వ్యవసాయ పనుల కోసం బయటకు వెళ్లే రై తులైతే ఎప్పుడు ఏ వైపు నుంచి వచ్చి పులి దాడి చే స్తుందోనని గజగజ వణికిపోతున్నారు. మహారాష్ట్ర నుం చి ఇక్కడికి వచ్చే పులులు కొంతకాలం ఇక్కడే ఉండే అవకాశాలున్న నేపథ్యంలో అటవీ అధికారులు అప్రమ త్తమవ్వడమేగాక.. వాటి సంరక్షణపై దృష్టి పెట్టారు. వా టిని నిత్యం ట్రాక్ చేస్తున్నారు. అటవీ సమీప గ్రామాల ప్రజలకు అవగాహన కల్పిస్తూ అలర్ట్ చేస్తున్నారు.

పక్షం రోజులుగా నిర్మల్‌లో ఒకటి..
రెండు నెలలుగా కవ్వాల్‌లో మరొకటి..

మహారాష్ట్ర అటవీ ప్రాంతం నుంచి నిర్మల్ జిల్లా సహ్యాద్రి పర్వత శ్రేణుల్లోకి ప్రవేశించిన పెద్దపులి గత పక్షం రోజులుగా ఇక్కడే మకాం వేసింది. కుభీర్ మండలం నుంచి కడెం వరకు సుమారు 200 కిలోమీటర్ల పొడవున ఉన్న సహ్యాద్రి పర్వత శ్రేణుల్లోని అడవుల్లో స్వేచ్ఛగా తిరుగుతుందని అధికారులు చెబుతున్నారు. ఆదిలాబాద్ జిల్లా తాంసి, తలమడుగు అడవుల నుంచి ఈ పులి నిర్మల్ జిల్లాలోని అడవుల్లో ప్రవేశించి ఉండొచ్చని భావిస్తున్నారు. తెలంగాణ కశ్మీర్‌గా పేరొందిన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అటవీ ప్రాంతం పెద్దపెద్ద చెరువులు, కుంటలు, జలాశయాలకు ప్రసిద్ధి. వన్యప్రాణుల నివాసానికి మన జిల్లా అడవులు ఎంతో అనువైనవి కావడంతో.. పెద్దపులి సైతం ఇక్కడి సహ్యాద్రి పర్వతాల్లో మకాం వేసినట్లు


నిర్మల్ ఘాట్ సెక్షన్‌పై రోడ్డు దాటుతున్న పులి

అధికారులు భావిస్తున్నారు. జిల్లాలోని సారంగాపూర్, కుంటాల, కుభీర్, నర్సాపూర్(జీ), దిలావర్‌పూర్, పెంబీ తదితర మండలాల్లోని అటవీ సరిహద్దు ప్రాంతాల్లో పెద్దపులి తిరుగుతున్నది. నిర్మల్ జిల్లాతో పాటు కవ్వాల్ టైగర్ రిజర్వ్‌లో దాదాపు రెండు నెలలుగా మరో పులి ట్రాక్ అవుతూ వస్తున్నది. జన్నారం, లక్షెట్టిపేట, మంచిర్యాల, బెల్లంపల్లి రేంజ్‌లతో పాటు ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ రేంజ్ అడవుల్లో ఇది తిరుగుతున్నట్లు ఫారెస్టు అధికారులు చెబుతున్నారు. ఇది బయటి నుంచి వచ్చి ఉండకపోవచ్చని, ఎప్పటి నుంచో మన జిల్లాలోనే ఉంటున్న పులి అని విశ్వసనీయంగా తెలిసింది. సాధారణంగా ఇది పులులు బయటికి వచ్చే సమయం కావడంతో అడవులు మొత్తం సంచరిస్తున్నాయని అధికారులు పేర్కొంటున్నారు. కొంత కాలంగా మంచిర్యాల జిల్లా హాజీపూర్, కాసిపేట మండలాల్లో ఈ పులి సంచరిస్తున్నది. ప్రస్తుతం కొన్ని రోజులుగా ర్యాలీగడ్‌పూర్ దట్టమైన అడవుల్లో ఈ పులి మకాం వేసింది.

వరుస దాడులు..
భయాందోళనలో జనాలు

పులి సంచారంతో అటవీ ప్రాంతాన్ని ఆనుకొని ఉన్న పంట చేలల్లోకి వెళ్లేందుకు రైతులు జంకుతున్నారు. రా త్రి వేళల్లో అటవీ మార్గంలో వెళ్లేందుకు సైతం జంకు తున్నారు. పులి గ్రామ శివారులోకి వచ్చిందని తెలిస్తే చా లు రెండు,మూడు రోజులు బయటికి రావడం లేదు. దీంతో వ్యవసాయ పనులకు, పాడి పశువులకు ఇబ్బం దులు ఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అటవీ అధికారులు రైతులకు, జనాలకు ముందస్తు సమాచారం ఇస్తున్నారు. పులి ఈ రోజు ఎక్కడ ఉంది.. ఏ వైపునకు వెళ్తుంద అని నిత్యం ట్రాక్ చేస్తూ.. జనాలను అలర్ట్ చేస్తున్నారు.

ఇది పులులు బయటికి వచ్చే సమయం

సాధారణంగా ఇది పులులు బయటికి వచ్చే సమయం. కవ్వాల్ టైగర్ రిజర్వ్‌లో పులులు తిరగడం అనేది సహజమైన విషయం. కాకపోతే జనవాసాల్లోకి రావడం, పశువులపై దాడి చేయడం వంటి ఘటనల నేపథ్యంలో అటవీ ప్రాంత ప్రజలను అలర్ట్ చేస్తున్నాం. వారికి అవగాహన కల్పిస్తున్నాం. మా ప్రత్యేక టీమ్‌ల ద్వారా పులి సంచరించే సమాచారం ఎప్పుటికప్పుడు తెలుసుకుంటున్నాం. పులుల సంరక్షణకు చర్యలు తీసుకుంటున్నాం.

- శివ్ఆశీష్ సింగ్,
జిల్లా అటవీ శాఖ అధికారి, మంచిర్యాల

ఇటీవల జరిగిన కొన్ని ఘటనలు

- నిర్మల్ జిల్లా కుంటాల మండలం సూర్యాపూర్ గ్రామానికి చెందిన పశువులపై పులి దాడి చేసింది. ఈ సమయంలో అక్కడే ఉన్న పశువుల కాపరులు కుంటి రాములు, దొంతుల చిన్నయ్య చెట్టుపైకి ఎక్కి ప్రాణాలు కాపాడుకున్నారు.
- కుంటాల మండల అంబుగాం గ్రామ శివారు లో నాలుగు రోజుల క్రితం పులి పాదము ద్రలను అధికారులు గుర్తించారు. వారం క్రితం సూర్యా పూర్, మెదన్‌పూర్, అంబుగాం గ్రామాల సరిహ ద్దులో సంచరించిన పులి మహారాష్ట్ర సరిహద్దుకు వెళ్లిపోయిందను కున్నారు. కానీ, శుక్రవారం ఉదయం మార్నింగ్ వాక్ కోసం వెళ్లిన కొందరు యువకులకు పులి కనిపించడంతో వెంటనే అటవీ అధికారులకు సమాచారం ఇచ్చారు.
- సారంగాపూర్ మండల పరిధిలోని మహాబూ బ్ ఘాట్‌లో ఆదివారం రాత్రి కొందరు వాహ నదారులకు పులి రోడ్డు దాటుతూ కనిపించిం ది. దీంతో వారు తమ సెల్‌ఫోన్‌లలో పులి ఫొటోలు, వీడియోలను రికార్డ్ చేశారు.
- తాజాగా మంగళవారం పెంబీ మండలంలోని అంకెనా జీపీలోగల బూరుగు పల్లిలో పెద్దపులి దాడి చేయడంతో ఆవు మృతి చెందింది.
- మంచిర్యాల హాజీపూర్ శివారులోని బుగ్గటు సమీపంలోని మామిడి తోటలో గొర్రెల మం దపై పులి దాడి చేసింది. ఓ గొర్రె చనిపోయిం ది. మరోగొర్రెను లాక్కెళ్లిపోయింది. ఆ తర్వాత ముల్కల్ల శివారులోని ర్యాలీవాగు ప్రాజెక్టు సమీపంలోని గేదెల మందపై దాడి చేసింది. ఓ గేదె తీవ్రంగా గాయపడ్డది.
- కాసిపేట మండలం గురువాపూర్, పెద్దధర్మారం, చింతగూడ, సల్వాలవాగు ప్రాంతాల్లో పులి సంచరిస్తున్నది. గురువాపూర్ శివారులో మూడు ఆవులపై దాడి చేయగా, అవి మృత్యువాత పడ్డాయి.

కలెక్టరేట్ ఎదుట కొనసాగుతున్న ఐకేపీ వీవోఏల సమ్మె

కలెక్టరేట్ ఎదుట ఐకేపీ వీవోఏల ఆందోళన

ఎదులాపురం, నవంబర్ 12 : అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చాల నే డిమాండ్‌తో తెలంగాణ ఐకేపీ వీవోఏల సంఘం ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. రెండో రోజైన మంగళవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా చేపట్టారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా నాయకులు లింగాల చిన్నన్న మాట్లాడుతూ.. సమస్యలను పరిష్కరించ డంతో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని ఆరోపించారు. స్త్రీనిధి ఇన్సెంటివ్‌లను గ్రామ సంఘాలకు ఇవ్వాలని, గ్రామ సంఘం నుంచి రూ.3 వేల వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. సంఘం నాయకులు దర్శనాల అరుణ్, లక్ష్మణచారి, ఫిరోజ్, రాజేశ్, బారిక్ పాల్గొన్నారు.